## జేసీని కలిసిన ఎంపీడీవోలు

బచ్చన్నపేట, డిసెంబర్ 18 : జనగామకు కొత్తగా జేసీ (ఎల్‌బీ)గా నియమితులైన పర్మార్ పింకేశ్‌లలిత్‌కుమార్‌ను సోమవారం జడ్పీ సీఈవో అనిల్‌కుమార్‌తో జిల్లాలోని ఎంపీడీవోలు కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఇందులో బచ్చన్నపేట ఎంపీడీవో రఘురామకృష్ణ, నర్మెట ఎంపీడీవో ఖాజామోయినొద్దీన్ ఉన్నారు.



కొత్త జేసీని కలిసిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీడీవోలు

## బాధిత కుటుంబానికి 'కొమ్మూరి' పరామర్శ

బచ్చన్నపేట, డిసెంబర్ 18 : మండలంలోని లక్ష్మాపూర్‌కు చెందిన రేషన్ డీలర్ ఇమ్మడి రాజేశ్‌ఖన్నా తల్లి కౌసల్య మృతిచెందగా సోమవారం డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రాజేశ్‌ఖన్నాను ఓదార్చారు. నాయకులు చల్లా రమేశ్‌రెడ్డి, జంగిలి స్వామి, ఎల్లయ్య, శ్రీధర్‌రెడ్డి, సిద్దులు, వెంకట్‌రెడ్డి, మహేశ్‌రెడ్డి, ముకుందారెడ్డి, భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



రాజేశ్‌ఖన్నా కుటుంబాన్ని పరామర్శిస్తున్న డీసీసీ అధ్యక్షుడు ప్రతాపరెడ్డి

## నేడు తరిగొప్పుల మండల సభ

తరిగొప్పుల, డిసెంబర్ 18 : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి సోమవారం తెలిపారు. ఉదయం 11.30 గంటలకు ఎంపీపీ జొన్నగాని హరిత అధ్యక్షతన ప్రారంభమయ్యే సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు వివిధ శాఖల అధికారులు విధిగా హాజరుకావాలని కోరారు. జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరవతారని తెలిపారు.



పాలకుర్తిలో బడి ఈడు పిల్లల సర్వే నిర్వహిస్తున్న సీఆర్‌పీలు

## బడీడు పిల్లలను బడిలోనే చేర్పించాలి

పాలకుర్తి, డిసెంబర్ 18: బడీడు పిల్లలను బడిలోనే చేర్పించాలని పాలకుర్తి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి తెలిపారు. బడీడు పిల్లలను గుర్తించేందుకు సోమవారం మండల కేంద్రంలో సీఆర్‌పీలు సర్వే నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 5 నుంచి 14 ఏళ్ల లోపు పిల్లలను తప్పనిసరిగా బడిలోనే నమోదు చేయాలన్నారు. లావుడియా కిషన్ పాల్గొన్నారు.

## ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు

దేవరుప్పుల, డిసెంబర్ 18: ఎస్సై శ్రవన్‌కుమార్‌ను ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్యా సజ్జన్ నేతృత్వంలో మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. వారిలో మండల నాయకులు మాసంపల్లి మహేందర్, రెడ్డిరాజుల రమేశ్, దరావత్ కీమా, కాంగ్రెస్ ధరావత్ తండా అధ్యక్షుడు ధరావత్ రవీందర్, కాంగ్రెస్ పార్టీ దేవునిగుట్టతండా అధ్యక్షుడు శ్రీనివాస్ ఉన్నారు.



ఎస్సై శ్రవన్‌కుమార్‌ను కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు

# ముగిసిన రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలు

**బాలుర విభాగంలో విజేతగా వరంగల్ జట్టు, బాలికల విభాగంలో నిజామాబాద్..**

తొర్రూరు, డిసెంబర్ 18: పట్టణంలోని యతిరాజారావు పార్కులో రెండు రోజులుగా కొనసాగుతున్న అండర్-17 రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలు సోమవారం ముగిశాయి. ఎస్‌జీఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీల్లో ఉమ్మడి పది జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. బాలుర విభాగంలో వరంగల్ జట్టు విజేతగా నిలువగా, ద్వితీయ స్థానంలో ఆదిలాబాద్, తృతీయ స్థానంలో కరీంనగర్ నిలిచాయి. బాలికల విభాగంలో విజేతగా నిజామాబాద్ జట్టు నిలువగా, రన్నరఫ్‌గా కరీంనగర్, తృతీయ స్థానంలో వరంగల్ జట్లు నిలిచాయి. విజేతలకు ఎస్‌జీఎఫ్ఐ రాష్ట్ర పరిశీలకుడు గంగా మోహన్, జిల్లా క్రీడా కన్వీనర్ చెడుపల్లి ఐలయ్య, ఎస్‌జీఎఫ్ఐ రాష్ట్ర ప్రతినిధులు ట్రోఫీలు అందజేశారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బిలాస్‌పూర్‌లో 2024 జనవరి 2 నుంచి 6వరకు జరిగే జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలకు 16 మంది చొప్పున బాలురు, బాలికలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పాఠశాల క్రీడా సమాఖ్య రాష్ట్ర పరిశీలకుడు మోహన్ మా ట్లాడుతూ.. పాఠశాల స్థాయిలోనే విద్యార్థు లు క్రీడల్లో పాల్గొనాలని కోరారు. రాష్ట్ర, జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు క్రీడా ధ్రువీకరణ పత్రాలు అందిస్తామన్నారు. ఇవి ఎంతో విలువైనవని, ఉన్నత విద్యనభ్యసించేందుకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ప్రభుత్వం 2 శాతం క్రీడా కోటా వర్తింపజేస్తుందని తెలిపారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ఐ ప్రతినిధులు ప్రేమ్, జలగం రఘువీర్, శంకరయ్య, ముఖర్జీ, ఉస్మాన్, శ్రీనివాస్, ఆయా జిల్లాల క్రీడాకారులు, కోచ్‌లు పాల్గొన్నారు.



బాలుర విభాగంలో విజేతగా ట్రోఫీ అందుకుంటున్న వరంగల్ జట్టు

# కేయూ సిగలో మరో కీర్తికిరీటం

- **ప్రపంచంలోనే 600వ అత్యంత స్థిరమైన విశ్వవిద్యాలయంగా ర్యాంకు**
- **దేశంలో 29వ స్థానం, రాష్ట్రంలో మొదటి స్థానం**
- **కేయూ రిజిస్ట్రార్ శ్రీనివాసరావు వెల్లడి**

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 18: కేయూ కీర్తికిరీటంలో మరో మణిహారం చేరింది. '2023 యూఐ గ్రీన్ మెట్రిక్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్'లో తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచింది. యూఐ గ్రీన్ మెట్రిక్‌లో ప్రపంచస్థాయి యూనివర్సిటీల్లో కేయూ 600వ స్థానం, దేశంలోని విశ్వవిద్యాలయాల్లో 29వ స్థానం, తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో మొదటి స్థానం, తెలుగు రాష్ట్రాల విశ్వవిద్యాలయాల్లో 2వ స్థానంలో నిలిచి సత్తా చాటింది. దీనికి సంబంధించిన సర్టిఫికెట్ యూఐ గ్రీన్ మెట్రిక్ చైర్‌పర్సన్ నుంచి మెయిల్‌లో అందినట్లు రిజిస్ట్రార్ శ్రీనివాస్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. కేయూ ప్రపంచస్థాయి 600వ అత్యంత స్థిరమైన విశ్వవిద్యాలయంగా ర్యాంకు పొందిందని, పర్యావరణ సుస్థిరత, బాధ్యతాయుతమైన క్యాంపస్ నిర్వహణపై విశ్వవిద్యాలయం దృష్టి సారించిన ప్రయత్నాలకు ఇది నిదర్శనమన్నారు. జాతీయంగా విశ్వవిద్యాలయం దేశంలో 29వ స్థానంలో ఉందని, దేశంలో హరిత కార్యక్రమాలు, స్థిరమైన అభ్యాసాలను ప్రోత్సహించడంలో ముందున్నట్లు గ్రీన్‌మెట్రిక్‌లో విశ్వవిద్యాలయం ర్యాంకింగ్, వివిధ కోణాల్లో దాని స్థిరత్వ పద్ధతుల సమగ్ర అంచనాపై ఆధారపడి ఉంటుందని, ఈ రంగాలకు కేయూ నిబద్ధతతో ఉన్నత ర్యాంకింగ్‌లో ఉందని, వివిధ అంశాలు.. ముఖ్యంగా మౌలిక వసతులు, పర్యావరణం, వ్యర్థాల నిర్వహణ, నీటి సంరక్షణ, బోధన, పరిశోధన, అవస్థాపన సౌకర్యాలు, రవాణా వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని ర్యాంకింగ్ ఎంపిక ఉంటుందన్నారు. వీసీ తాటికొండ రమేశ్ ఈ సందర్భంగా బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులను అభినందించారు. ఇటీవల న్యాక్-ఏ ప్లస్ గ్రేడ్ సాధించిన విషయాన్ని గుర్తు చేశారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడిపై కేసు

జనగామ చౌరస్తా, డిసెంబర్ 18 : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎర్రమల్ల సుధాకర్‌పై కేసు నమోదైనట్లు అర్బన్ సీఐ ఎలబోయిన శ్రీనివాస్ తెలిపారు. ఇటీవల అదే పార్టీకి చెందిన ఓ మైనార్టీ మహిళా కార్యకర్తపై అసభ్యంగా ప్రవర్తించాడనే ఫిర్యాదు మేరకు ఆదివారం కేసు నమోదు కాగా విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఇటీవల నిర్వహించిన పార్టీ సమీక్ష సమావేశంలో బాధిత మహిళా కార్యకర్త నియోజకవర్గంలో పార్టీ ఓటమికి గల కారణాలను వివరిస్తుండగా, అక్కడే ఉన్న మాజీ మున్సిపల్ చైర్మన్ సుధాకర్ సదరు మహిళ భుజంపై చెయ్యివేసి బయటకి గెంటివేసినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. మహిళ అని కూడా చూడకుండా, తన మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించిన సుధాకర్‌పై చర్యలు తీసుకోవాలని ఆమె అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈమేరకు సుధాకర్‌పై సెక్షన్ 354, 294(బీ) కింద కేసు నమోదైంది. ఇద్దరు వ్యక్తులు కూడా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే కావడంతో ఈ సంఘటన స్థానికంగా సంచలనం రేపింది. రాష్ట్రంలో ఆ పార్టీ అధికారంలోకి వచ్చి పట్టుమని పది రోజులు కాకుండానే జిల్లా నాయకులు ఇలా వర్గాలుగా చీలిపోయి కేసులు పెట్టుకునే వరకు వెళ్లడం రాజకీయ వర్గాల్లో ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.



నిరసన వ్యక్తం చేస్తున్న టాటా మ్యాజిక్, ఆటో డ్రైవర్‌లు

## ములుగులో ఆటో డ్రైవర్ల నిరసన

ములుగు రూరల్, డిసెంబర్ 18 : జిల్లా కేంద్రంలో సోమవారం టాటా మ్యాజిక్, ఆటో డ్రైవర్లు తమ వాహనాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో తమకు జీవనోపాధి దెబ్బ తిన్నదన్నారు. ప్రభుత్వం ఈ పథకం అమలు చేస్తున్నప్పటి నుంచి గ్రామాలకు ప్రయాణికులను తీసుకెళ్లే తమకు గిరాకీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రైవేటు డ్రైవర్లను ఆదుకోవాలని వారు కోరారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

పరకాల, డిసెంబర్ 18: ద్విచక్ర వాహ నం పైనుంచి పడి యువకుడు మృతి చెంది న ఘనట నాగారంలో సోమవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకా రం.. గ్రామానికి చెందిన కంచె కృష్ణ(25) ఆదివారం సా యంత్రం ఇంటి నుంచి బైక్‌పై పరకాలకు వచ్చాడు. పనులు ముగించుకొని తిరిగి అర్ధరాత్రి సమయంలో నాగారం గ్రామానికి వె ళ్తుండగా పట్టణ శివారులో ద్విచక్ర వాహ నం అదుపుతప్పి పడిపోయాడు. సోమవారం ఉదయం స్థానికులు గమనించి కృష్ణ తండ్రి రవీందర్‌కు సమాచారమిచ్చరు. కుటుంబ సభ్యులు ఘటనా స్థలికి చేరుకొని కృష్ణను పరకాలలోని దవాఖానకు తరలించారు. అతడిని పరిశీలించిన వైద్యులు అ ప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి తండ్రి రవీందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



వీరభద్రస్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

## వైభవంగా వీరభద్రస్వామి కల్యాణం

కురవి, డిసెంబర్ 18: హైదరాబాద్‌లోని కర్మాన్‌ఘాట్‌లో సోమవారం కురవి భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కల్యాణాన్ని అర్చకుడు రెడ్యాల శ్రీనివాస్ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ పాల్గొని పూజలు చేశారు. తీర్థప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో కురవి ఆలయ ఈవో సత్యనారాయణ, ఆలయ మాజీ చైర్మన్లు మేక దామోదర్‌రెడ్డి, బాదావత్ రామునాయక్, కాంగ్రెస్ నాయకులు రాజేందర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పలు రైళ్లు రద్దు

కాజీపేట, డిసెంబర్ 18: సికింద్రాబాద్ రైల్వే డివిజన్ పరిధిలోని కాజీపేట రైల్వే జంక్షన్- బలార్ష సెక్షన్‌లోని హసన్‌పర్తి రోడ్డు-ఉప్పల్ రైల్వే స్టేషన్ల మధ్య జరుగుతున్న మూడో లైన్ ఇంటర్ లాకింగ్ పనుల కారణంగా నేటి నుంచి జనవరి 13 వరకు పలు రైళ్లను రద్దు చేసినట్లు రైల్వే అధికారులు సోమవారం తెలిపారు. కాజీపేట రైల్వే జంక్షన్- సిర్పూర్ రైల్వే స్టేషన్, బల్లార్ష- కాజీపేట రైల్వే స్టేషన్ల మధ్య నడిచే రామగిరి మెమొ రైలును రాకపోకలను ఈ నెల 19 నుంచి జనవరి 13 వరకు, సికింద్రాబాద్- సిర్పూర్ కాగజ్‌నగర్ మధ్య నడిచే రైలును రాక పోకల్లో జనవరి 2 నుంచి 13 వరకు రద్దు చేసినట్లు తెలిపారు.